# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 2 | సంచిక: 269 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 4 జనవరి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి




## పాతబస్తీ మెట్రో పనులు వేగవంతం

### 7న బాధితులకు పరిహారం పంపిణీ

**హైదరాబాద్, జనవరి 3 (ప్రభాత ఉదయం):** పాతబస్తీలో మెట్రో నిర్మాణానికి అవసరమైన క్షేత్రస్థాయి పనులను హైదరాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్‌ఏఎంఎల్), రెవెన్యూ అధికారులు వేగంగా పూర్తి చేస్తున్నారు. ప్రధానంగా మెట్రో ఏర్పాటు కోసం ఆస్తులు కోల్పోతున్న బాధితులకు పరిహారం అందించే కార్యక్రమాన్ని చివరి దశకు తీసుకొచ్చారు. సమ్మతి లేఖలు ఇచ్చిన వారికి ఈ నెల 7న హైదరాబాద్ కలెక్టరేట్‌లో పరిహారం చెక్కులు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రెండో దశ విస్తరణలో భాగంగా ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల పనులను రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతగా పరిగణిస్తోంది. రూ.2,741 కోట్లతో ఈ కారిడార్‌ను పూర్తి చేసేందుకు సిద్ధమైంది. దారుల్‌షిఫా, ఆలిజాకోట్ల, హరిబౌలి, మీర్ మోమిన్‌దైరా, లాల్‌దర్వాజా మోడ్, ఆలియాబాద్ జెండా, ఫలక్‌నుమా మీదుగా చేపడుతున్న నిర్మాణంలో 1,100 ఆస్తులు కోల్పోతున్నట్లు హెచ్‌ఏఎంఎల్ అధికారులు గతంలోనే ప్రకటించారు. వీటికి సంబంధించి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి దశలవారీగా నోటిఫికేషన్ జారీ చేశారు. ఆస్తులు కోల్పోతున్న వారికి గజానికి రూ.81 వేలు ఇస్తున్నట్లు

..మిగతా 2లో

## త్వరలో మల్లన్నసాగర్ నుంచి

# రాజధానికి తాగునీటి సరఫరా!

**2050 నాటికి తాగునీటి అవసరాలకు భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ ఆదేశం**

**నగర అవసరాల కోసం 20 టీఎంసీల నీటిని తెచ్చుకునేలా మార్పులకు ఆమోదం**



**హైదరాబాద్, జనవరి 3 (ప్రభాత ఉదయం):** హైదరాబాద్ మహానగరంలో తాగునీటి అవసరాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. 2050 నాటికి పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా తాగునీటి ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జలమండలి అధికారులను ఆదేశించారు. జలమండలి బోర్డు ఛైర్మన్ హోదాలో తొలిసారిగా జలమండలి అధికారులతో సీఎం రేవంత్ సమావేశమయ్యారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మున్సిపల్, నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శులు దానకిషోర్, రాహుల్ బొజ్జా, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి సహా సంబంధిత ఉన్నతాధికారులు హాజరయ్యారు.
ప్రస్తుతం నగరంలో జరుగుతున్న తాగునీటి సరఫరా, డిమాండ్, జలమండలి ఆర్థిక పరిస్థితిని సీఎం రేవంత్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు. గ్రేటర్ వ్యాప్తంగా 9 వేల 800 కిలో మీటర్ల నెట్‌వర్క్ ద్వారా 13.79 లక్షల కనెక్షన్లకు తాగునీటిని సరఫరా చేస్తున్నట్లు అధికారులు సీఎంకు నివేదించారు. మంజీరా, సింగూరు, గోదావరి, కృష్ణా నుంచి నీటి సరఫరా జరుగుతోందని, ప్రస్తుతం గోదావరి ఫేజ్ 2 ద్వారా మరింత నీటిని ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్‌కు తీసుకొచ్చే ప్రాజెక్టు రూపకల్పన జరిగినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించారు. అయితే ఆ ప్రాజెక్టు కోసం మల్లన్నసాగర్ లేక

..మిగతా 2లో

## మంత్రివర్గ విస్తరణ

# మరింత ఆలస్యం



**హైదరాబాద్, జనవరి 3 (ప్రభాత ఉదయం):** రాష్ట్రంలో మంత్రి వర్గ విస్తరణ ఆరడుగులు ముందుకు, మూడు అడుగులు వెనక్కి అన్న చందంగా మారింది. ప్రజా పాలన పేరుతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ సంవత్సరం పూర్తయినా మంత్రి వర్గ విస్తరణ చేపట్టడం లేదు. కీలకమైన శాఖలు సీఎం రేవంత్ రెడ్డి వద్దే ఉండటంతో పాలన పడకేసింది. ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి లేకపోవడంతో గురుకులాల పరిస్థితి దారుణంగా మారింది. సరైన పర్యవేక్షణ, పాలన వైఫల్యంతో విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్నారు.
కాగా, గత కొన్ని నెలలుగా విస్తరణపై కొనసాగుతున్న ఊహాగానాలు కొనసాగుతున్నాయి. అయితే విస్తరణ మరింత ఆలస్యం అయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. డిసెంబరు ఆఖరులోగా జరిగే అవకాశం ఉందంటూ మంత్రులు సైతం ప్రకటనలు చేయడం.. అధిష్ఠానంతో చర్చలు.. విస్తరణ ఉంటుందని అంతా భావించినా, తాజా పరిణామాలను బట్టి అలాంటి పరిస్థితులు కనిపించడం లేదు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉండటం, ఈ నెల మూడో వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం విదేశీ పర్యటనకు వెళ్లటం, ఆ తర్వాత ఫిబ్రవరిలో బడ్జెట్ సమావేశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో జనవరిలో మంత్రివర్గ విస్తరణకు అవకాశాలు తక్కువేనని కాంగ్రెస్ ముఖ్యనేతలు అభిప్రాయపడుతున్నారు. దీంతో పార్టీ కోసం పని చేసిన ఆశావహులు తీవ్ర నిరాశలో కూరుకుపోతున్నారు. ప్రతి పనికి ఢిల్లీ అధిష్టానంపై ఆధారపడటంపై అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో పాలన పడకేయడంతో ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తుంటే సమాధానం చెప్పలేకపోతున్నామని కాంగ్రెస్ నాయకులు వాపోతున్నారు.



## ఢిల్లీపై ప్రధాని

# వరాల జల్లు

### రూ.4,500 కోట్ల విలువైన వివిధ పథకాల ప్రారంభం

**న్యూఢిల్లీ, జనవరి 3 (ప్రభాత ఉదయం):** ఢిల్లీ రాష్ట్ర ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ నేడు రూ.4,500 కోట్ల విలువైన వివిధ పథకాలను కానుకగా అందించనున్నారు. ప్రధాని మోడీ శుక్రవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, శంకుస్థాపన చేసారు. 'అందరికీ హౌసింగ్' ప్రతిజ్ఞలో భాగంగా, ఢిల్లీలోని అశోక్ విహార్‌లోని స్వాభిమాన్ అపార్ట్‌మెంట్‌లో ఇన్-సిటు స్లమ్ రిహాబిలిటేషన్ ప్రాజెక్ట్ కింద మురికివాడల కోసం నిర్మించిన కొత్త ఎ÷-లాట్‌లను ప్రధాని మోదీ శుక్రవారం సందర్శించారు. ఢిల్లీలో ర్యాలీకి ముందు ప్రధాని మోడీ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియోను పోస్ట్ చేశారు. ఢిల్లీ ప్రజలకు మెరుగైన అవకాశాలు, నాణ్యమైన జీవితాన్ని అందించాలనే మా అచంచలమైన నిబద్ధత ఈ రోజు ప్రారంభించబడుతున్న ప్రాజెక్టులలో ప్రతిబింబిస్తుందని రాసుకొచ్చారు. ఢిల్లీలోని అశోక్ విహార్‌లో మురికివాడల కోసం కొత్తగా నిర్మించిన 1,675 ఫ్లాట్‌లను ప్రధాని మోడీ ప్రారంభించి, అర్హులైన

..మిగతా 2లో

## మహిళా లోకానికి

# సావిత్రిబాయి పూలే స్ఫూర్తి

### కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలి

**జ్యోతిబా పూలే జయంతి అంటే ఆడబిడ్డల పండుగ : ఎంఎల్‌సీ కవిత**



**హైదరాబాద్, జనవరి 3 (ప్రభాత ఉదయం):** కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆమె కోరారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఇందిరా పార్క్‌లో నిర్వహించిన బీసీ సంఘాల మహాసభలో ఎమ్మెల్సీ కవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం మహాత్మా జ్యోతిబాపూలే సతీమణి సావిత్రి బాయి పూలే 194వ జన్మదినమని, దేశంలోని ఆడ బిడ్డలందరికీ నేడు పండగ దినమని కవిత చెప్పారు. సావిత్రబాయి పూలే పులి బిడ్డ అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కవిత మాట్లాడుతూ.. "సావిత్రి బాయిపూలే ఉద్యమ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. చరిత్ర తెలుసుకున్న వాళ్లే భవిష్యత్తు నిర్మాణం చేస్తారన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో బీసీలకు ఏం జరిగిందో ఒక్కసారి ఆలోచించాలని కోరారు. చాలా మంది కులం లేదని, కులరహిత సమాజం నిర్మిస్తామని గొప్పగొప్ప మాటలు చెప్తారు, కానీ భారతదేశంలో కులాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ కులాల ఆధారంగానే జీవిస్తున్నా రన్నారు. అందుకే ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం రాసిన పెద్దలు కొన్ని హక్కులు కల్పించారని కవిత గుర్తు చేశారు. రాజ్యాంగం రాసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్‌కు

..మిగతా 2లో



## ఫార్ములా ఈ కార్ రేసు కేసులో

# అధికారులకు మళ్లీ పిలుపు

### 8,9 తేదీల్లో రావాలని ఆదేశం

**హైదరాబాద్, జనవరి 3 (ప్రభాత ఉదయం):** ఫార్ములా ఈ కార్ రేసు కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ విచారణ నిమిత్తం అధికారులకు మళ్లీ పిలుపునిచ్చింది. ఈనెల 8, 9 వ తేదీల్లో బీఎల్ఎన్‌రెడ్డి, అరవింద్‌కుమార్‌లకు రావాల్సిందిగా పిలిచింది. అయితే తమకు కొంత సమయం కావాలని, రెండు, మూడు వారాలపాటు సమయం కావాలని అధికారులు కోరారు. దీంతో ఈనెల 8, 9 తేదీల్లో తప్పకుండా హాజరుకావాలని ఈడీ నోటీసులు పంపింది. కాగా ఫార్ములా ఈ కారు రేసు కేసులో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి గురువారం ఈడీ విచారణకు హాజరు కాలేదు. తనకు కొంత సమయం కావాలని ఆయన ఈ మెయిల్ ద్వారా ఈడీ అధికారులను కోరారు. దీనికి వారు సానకూలంగా స్పం దించి.. మరోసారి పిలుస్తామని జవాబు ఇచ్చారు. శుక్రవారం విచారణకు హాజరు కావాల్సిన సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ కూడా తాను రాలేనని, మరో తేదీ ఇవ్వాలని కోరారు. దీంతో ఆయనను కూడా మరో రోజు విచారణకు పిలుస్తామని అధికారులు తెలిపారు.

# చదువుల తల్లి సాయిత్రిబాయి పూలే

**ప్రతి ఒక్కరూ పూలేను ఆదర్శంగా తీసుకోవాలి: సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్, (ప్రభాత ఉదయం): ప్రతి ఒక్కరూ చదువుల తల్లి, భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఆమె విద్యాభివృద్ధికి కెంతో కృషి చేశారని కొనియాడారు. ఆ రోజుల్లోనే మహిళా సాధికారిత కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. శుక్రవారం ఆమె జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆ మహనీయురాలికి నివాళులు అర్పించారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సామాజిక అసమానతలు, లింగ వివక్ష వంటి అనేక సామాజిక రుగ్మతలపై సావిత్రీబాయి పూలే అనేక పోరాటాలు చేశారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారుసమాజ హితం కోసం ఆ మహనీయురాలు చేసిన సేవలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. కాగా, మహిళలు, ఆడపిల్లల చదువు కోసం చేసిన విశేష సేవలకు గానూ ప్రతి ఏటా జనవరి 3న వారి సేవలు స్మరించుకుంటూ అధికారికంగా టీచర్స్ డే నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# ఢిల్లీపై ప్రధాని వరాల జల్లు

మొదటి పేజీ తరువాయి...

లబ్దిదారులకు స్వాభిమాన్ అపార్ట్‌మెంట్ల తాళాలను అందజేసారు. కొత్తగా నిర్మించిన పాట్‌ల ప్రారంభోత్సవం ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా రెండవ విజయవంతమైన ఇన్-సిటు స్లమ్ పునరావాస ప్రాజెక్ట్‌ను పూర్తి చేసింది. ఈ ప్రాజెక్ట్ ముఖ్య లక్ష్యం ఢిల్లీలోని మురికివాడల నివాసులకు తగిన సౌకర్యాలతో మెరుగైన, ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించడం. ఇక ఎ÷-లాట్స్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.25 లక్షలు వెచ్చించగా.. అర్హులైన లబ్దిదారులు మొత్తం సొమ్ములో 7 శాతం లోపే చెల్లించనున్నారు. అలాగే ఢిల్లీ యూనివర్సిటీలో రూ.600 కోట్ల కంటే ఎక్కువ వ్యయంతో మూడు కొత్త ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఇది తూర్పు ఢిల్లీలోని సూరజ్మల్ విహార్ లోని తూర్పు క్యాంపస్‌లో ఒక అకడమిక్ బ్లాక్, ద్వారకలోని పశ్చిమ క్యాంపస్‌లో ఒక అకడమిక్ బ్లాక్‌ని కలిగి ఉంటుంది. అలాగే నజఫ్‌గఢ్‌లోని రోషన్‌పురాలోని వీర్ సావర్కర్ కళాశాల భవనం కూడా ఉంది. వీటిలో విద్య కోసం అత్యాధునిక సౌకర్యాలు కల్పించనున్నారు.

# మహిళా లోకానికి సాయిత్రిబాయి పూలే స్ఫూర్తి

మొదటి పేజీ తరువాయి...

దేశ ప్రజలందరూ చేతిలెత్తి మెక్కాలన్నారు. ఆయన హక్కులు కల్పించకపోతే ఎస్సీ, ఎస్టీలకు ఇప్పటికీ ఎటువంటి ఫలాలు దక్కేవి కాదని పేర్కొన్నారు. అలాగే బీసీలోని అన్ని కులాలకు రాజ్యాంగంలో రక్షణ కల్పిస్తే బాగుండేదని అన్నారు. 1953లో అప్పటి ప్రధాని నెహ్రూ బీసీలపై అధ్యయనం చేయడానికి కాకా కాలేల్కర్ కమిషన్ వేశారని, పాపం ఆ పెద్దమనిషి రెండేళ్లు శ్రమించి రిపోర్టు ఇస్తే నెహ్రూ దాన్ని తిరస్కరించారన్నారు. ఇది చరిత్ర, కాదనలేని వాస్తవం. మండల్ కమిషన్ రిపోర్టును పదేళ్లపాటు బీరువాలో పెట్టారన్నారు. మండల్ కమిషన్ రిపోర్టును వీపీ సింగ్ అమలు చేస్తే ఆయన ప్రభుత్వాన్ని కూలగొట్టారని తెలిపారు. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే దేశం విచ్ఛిన్నం అవుతుందని ఆనాడు రాజీవ్ గాంధీ చెప్పలేదా?. బీసీల కోసం పోరాడే మమ్మల్ని మీకు ఇప్పుడు బీసీలు గుర్తుకు వచ్చారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ద్రోహం చేసిందని" కవిత మండిపడ్డారు.

# పాతబస్తీలో మెట్రో పనులు షురూ

మొదటి పేజీ తరువాయి...

ఇటీవల హెచ్‌ఏఎంఎల్, రెవెన్యూ అధికారులు ప్రకటించారు. దీనికి అంగీకరించే వారు రసూల్‌పురాలోని మెట్రో భవన్‌కు వచ్చి డాక్యుమెంటేషన్‌ను పూర్తి చేసుకోవాలని సూచించారు. దీంతో పాత బస్తీలోని ఆయా ప్రాంతాలకు చెందిన బాధితులు పది రోజులుగా మెట్రో భవన్‌కు తరలివెళ్తూ ఆ ప్రక్రియను పూర్తి చేసుకుంటున్నారు. ఇప్పటివరకు 189 ఆస్తులకు సంబంధించి యజమానులు సమ్మతి లేఖలు ఇచ్చినట్లు ఓ అధికారి తెలిపారు. మరో నాలుగు రోజుల్లో 300 మంది వచ్చే అవకాశం ఉందని చెప్పారు. హైదరాబాద్ కలెక్టరేట్‌లో మంత్రులు, ఎంపీ చేతుల మీదుగా బాధితులకు చెక్కులు పంపిణీ చేసిన మరుసటి రోజు నుంచే పాత బస్తీలో కూల్చివేతలు ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు హెచ్ ఏఎంఎల్ అధికారులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. తొలి విడతలో 50 మందికి కలెక్టరేట్‌లో చెక్కులు పంపిణీ చేసి, మిగతా వారికి మెట్రోభవన్‌కు పిలిచి అందజేయనున్నారు. చెక్కులు తీసుకున్నవారి ఆస్తులను వరుసగా తొలగించనున్నారు.

## త్వరలో మల్లన్నసాగర్ నుంచి
# రాజధానికి తాగునీటి సరఫరా!

మొదటి పేజీ తరువాయి...

కొండపోచమ్మ సాగర్‌ను నీటి వనరుగా ఎంచుకునే అంశంపై సీఎంతో అధికారులు చర్చించారు. కన్సల్టెన్సీ ఏజెన్సీలు ఇచ్చిన నివేదికలు, నీటి లభ్యత, లిఫ్టింగ్ వ్యయాన్ని దృష్టిలో పెట్టుకొని మల్లన్నసాగర్ నుంచే తాగునీటి సరఫరా చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. అలాగే గతంలో ప్రతిపాదించిన 15 టీఎంసీలకు బదులు నగర అవసరాల దృష్ట్యా 20 టీఎంసీలు సరఫరా చేసుకునేలా చేసిన మార్పులకు ఆమోదం తెలిపారు. జలమండలి తమ సొంత ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని, అందుకు అనుసరించాల్సిన విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు. జలమండలి కొత్తగా చేపట్టే ప్రాజెక్టులకు అవసరమయ్యే నిధులను సమకూర్చుకోవాలని, తక్కువ వడ్డీతో రుణాలు తెచ్చుకునే ప్రత్యామ్నాయాలపై ఎంచుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అందుకు వీలుగా ప్రాజెక్టు డీపీఆర్‌లు తయారు చేయాలని ఆదేశించారు. నగరంలోని మంజీర పాత పైపులైన్లకు ప్రత్యామ్నాయంగా అధునాతన లైన్లు నిర్మించేలా కొత్త ప్రాజెక్టు చేపట్టాలని సీఎం రేవంత్ ఆదేశించారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల జీవన్ మిషన్ ద్వారా నిధులు తెచ్చుకునేందుకు వీలుగా డీపీఆర్‌లు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి జలమండలి ఉన్నతాధికారులను సూచించారు.



# భారతదేశంలో మహిళల హక్కులను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించిది సావిత్రి బాయి పూలే

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి**

కుత్బుల్లాపూర్, జనవరి 3 (ప్రభాత ఉదయం) భారతదేశంలో మహిళల హక్కులను మెరుగుపరచడంలో ఆమె కీలక పాత్ర పోషించిది సావిత్రి బాయి పూలే అని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. సావిత్రి బాయి పూలే 194వ జయంతి సందర్బంగా తెలంగాణ బీసీ మహిళ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్ శ్రీనివాస్ నగర్ లో నిర్వహించిన జయంతి వేడుకలకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్ని చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అయన మాట్లాడుతు భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త కవయిత్రి, మహారాష్ట్రలోతనజ్యోతి బా పూలేతో కలిసి భారతదేశంలో మహిళల హక్కులను మెరుగుపరచడంలో ఆమె కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆమె భారతదేశ స్త్రీవాద ఉద్యమానికి మార్గదర్శకురాలిగా పరిగణించబడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్ ముదిరాజ్, ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు డా. అవిజె జేమ్స్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ మీర్జా సుల్తాన్ ఫలారుద్దీన్, దొర అరుణ్, హన్మంతు, అంబదాస్, గురుమూర్తి , లాల్ మొహమ్మెద్, సరిత, కుమారి, నాగమణి, ధనలక్ష్మి, అశ్విని తదితరులు పాల్గొన్నారు.




సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జగదీశ్వర్ గౌడ్

# భారత తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే

**సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన జగదీశ్వర్ గౌడ్**

కూకట్‌పల్లి,జనవరి 2 (ప్రభాత ఉదయం) సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నల్లగండ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ మహానీయురాలి చిత్రపటానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, నియోజకవర్గ నాయకులతో కలిసి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామ్, లోకేష్, భుజంగం, శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివానంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# టిపిసిసి అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ,సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి, జనవరి 3 (ప్రభాత ఉదయం) తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను టిపిసీసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తో కలిసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ దళిత నేత గజనంద్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి




గద్వాల ప్రతినిధి, జనవరి 3(ప్రభాత ఉదయం)రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తెలంగాణలో 12 యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని శుక్రవారం గద్వాలలోని పీజీ సెంటర్ లో అధ్యాపకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలుపుతూ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చవ్వా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ... రెగ్యులరైజ్ చేయడం ఆలస్యం అయితే ఉద్యోగ భద్రతతో కూడిన బేసిక్ ండి ఎ ం హెచ్ ఆర్ ఎ ం3% ఇంక్రిమెంట్ ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీజీ సెంటర్ గద్వాల అధ్యాపకులు డాక్టర్ మంగళగిరి శ్రీనివాసులు, డాక్టర్ మహేందర్, డాక్టర్ గోపినాథ్ రాథోడ్, వి. గణేష్, అరవింద్, మహమ్మద్ రాఫి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో మహిళ ప్రసవం



గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి3(ప్రభాత ఉదయం)గద్వాల ఆర్టీసీ బస్సులో నిండు గర్భిణికి పురిటి నొప్పులు రావడంతో డ్రైవర్, కండక్టర్ సహకారంతో ప్రయాణికులే పురుడు పోశారు. ఈ ఘటన శుక్రవారం గద్వాల జిల్లా గద్వాల ఆర్టీసీ డిపో పరిధిలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. రాయచూరు జిల్లా బాయిదొడ్డి గ్రామానికి చెందిన పావని వివాహం కేటిదొడ్డి మండలం గువ్వలదిన్నె గ్రామానికి చెందిన నరేష్ తో జరిగింది. పావని నిండు గర్భిణి కావడంతో హెల్త్ చెకప్ కోసం శుక్రవారం ధరూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కర్ణాటక రాష్ట్రం బాయిదొడ్డి గ్రామం నుంచి గద్వాలకు బయలుదేరింది. ఈ క్రమంలో గద్వాల ఆర్టీసీ డిపో బస్సులో గర్భిణి పావని ఎక్కింది. ఈ క్రమంలో నందిన్నె గ్రామం వద్దకు రాగానే ఆమెకు పురిటి నొప్పులు మొదలయ్యాయి. వెంటనే కండక్టర్, డ్రైవర్ స్పందించి బస్సును రోడ్డు పక్కకు ఆపారు. తోటి ప్రయాణికులు సహాయం చేయగా.. పావని పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం 108 వాహనంలో గద్వాల ఏరియాస్పత్రికి తరలించారు. తల్లీబిడ్డ ఆరోగ్యంపై ఆర్టీసి డిపో అధికారులు వైద్యులను అడిగి తెలుసుకున్నారు. డ్రైవర్ ఎస్ఎన్ గౌడ్, కండక్టర్ కిషోర్ ను ప్రయాణికులను అభినందించారు

# కార్మికులను ఒత్తిడికి గురి చేయవద్దు




గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి3(ప్రభాత ఉదయం)హామీల అమలు కోసం ఉద్యమిస్తున్న తమపై అధికార యంత్రాంగం ఒత్తిడి తీసుకురావద్దని తెలంగాణ సివిల్ సప్లై హమాలీస్ యూనియన్( సీఐటీయూ అనుబంధం) జిల్లా సహాయ కార్యదర్శి శివకృష్ణ కోరారు. శుక్రవారం గద్వాలలోహమాలీ కార్మికుల నిరవధిక సమ్మె సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సివిల్ సప్లై హమాలి కార్మికులు సమస్యల పరిష్కారం కోసం గత మూడు రోజులుగా నిరవధిక సమ్మెను చేస్తున్నామని తమ సమస్యలను ప్రభుత్వం అధికార యంత్రాంగం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకుండా అధికార యంత్రాంగం సమ్మె విరమించమని తమపై ఒత్తిడి తీసుకురావడం సరైన పద్ధతి కాదన్నారు తాము చేపట్టిన సమ్మె ఆకస్మాత్తు గా చేపట్టలేదని అన్నారు.ఎన్నో పోరాటాల ఫలితంగా అధికార యంత్రాంగం ఎగుమతి దిగుమతి నూతన రేట్లను చర్చల ద్వారా అంగీకరించిందని అన్నారు. సమ్మెకు సంబంధించి అధికార యంత్రాంగం ప్రభుత్వానికి మందస్తు సమ్మె నోటీసులు అందచేసిన ఎటువంటి స్పందన లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మెకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ కార్మికులు నరేష్, గోవిందు, ఆంజనేయులు, చిన్న నందకిషోర్, భాస్కర్, సాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రీ బాయి ఉద్యమ స్ఫూర్తి అందరికీ ఆదర్శం

గద్వాల టౌన్, జనవరి3(ప్రభాత ఉదయం)విద్యపై ప్రప్రథమంగా గళమెత్తిన ఉద్యమకారిణి, ఆదర్శ ఉపాధ్యాయురాలు సావిత్రీ బాయి పూలే అని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా శుక్రవారం గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బహుజన చైతన్య స్ఫూర్తి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షనీయం అని, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. మహిళల చదువు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగమూర్తి, ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే కు పుష్పాంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

# ఉద్యమ నేత దరువు అంజన్నకు నంది అవార్డు



**నంది అవార్డు ఇచ్చి ఘనంగా సత్కరించిన మోక్షిత సేవా సమితి...**
**కళా రంగానికి ఎనలేని సేవలు అందించిన అంజన్న...**
**ఏమ్మెల్యే పాల్వాయి హరీష్**

కుత్బుల్లాపూర్,జనవరి 3 (ప్రభాత ఉదయం) తెలంగాణ ఉద్యమంలో ప్రతి పల్లె పల్లె తిరిగి ఉద్యమానికి ఊతమిచ్చింది దరువు అంజన్న అని, 1994 లో మొదలైన అంజన్న ఉద్యమ ప్రస్థానం నేటికి పీడిత తాడిత హక్కులకై కొనసాగుతూనే ఉదని, తెలంగాణ ఉద్యమంలో ఆడి పాడి తెలంగాణను తీసుకురావడంలో కీలక భూమిక పోషించిన అంజన్న, నేడు నిరుద్యోగ కళాకారులకు న్యాయం జరగాలని, వారికి ఉద్యోగాలు రావాలని వారికి వెన్నుదన్నుగా నిలుస్తున్న అంజన్న ను నంది అవార్డు ఇచ్చి సత్కరించుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నామని మోక్షిత సేవా సమితి ఫౌండర్ సంతోష్ తెలిపారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లో జరిగిన నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని నేషనల్ నంది అవార్డు పురస్కారాలలో భాగంగా దరువు అంజన్నకు నంది అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ మాట్లాడుతూ, దరువు అంజన్న పటిమను తెలంగాణ ఉద్యమంలో చూస్తూనే ఉన్నానని, తెలంగాణ తీసుకురావడంలో అంజన్న పాత్ర గణనీయమైనదని, మారు మూల ప్రాంతం సిద్దిపేట జిల్లా రాయపోల్ గ్రామంలో జన్మించిన అంజన్న ఉద్యమంలో అంచలంచలుగా ఎదిగి ఉస్మానియా యూనివర్సిటీ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు సంపూర్ణంగా విజయవంతం చేశాదని, నిస్వార్థపరుడైన ఇంత గొప్ప ఉద్యమ నాయకుడిని సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. అంతకుముందు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు ప్రస్తావించిన విషయాలపై స్పందిస్తూ తప్పనిసరిగా నేను శాసనసభలో నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చే విధంగా మాట్లాడతానని ప్రభుత్వం పై వత్తిడి తెస్తానని అన్నారు. ప్రభుత్వం దగ్గర ఉన్న 720 మంది లిస్టులో అందరికీ ఉద్యోగాలు వచ్చే విధంగా నేను ప్రతిపక్షంగా కోరుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి, నరేష్, శశి కుమార్ రెడ్డి, సత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థినులకు ఉపన్యాస పోటీలు

గద్వాల రూరల్, జనవరి 3(ప్రభాత ఉదయం) గద్వాలలోని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల లో ఎన్ఎస్ఎస్ మరియు చరిత్ర శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.మీనాక్షి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిసల్ డాక్టర్ ఎ.మీనాక్షి మాట్లాడుతూ సావిత్రీబాయిపూలే నాటి సమాజంలో బాలికల విద్య- కోసం ఉపాధ్యాయురాలుగా ఆహర్మిషలు శ్రమించి, సమాజంలో ఉన్న, అంటరానితనం, బాల్య వివాహాలులకు వ్యతిరేకంగా, ప్లేగువ్యాధి రోగులకోసం పాటపడుతూ ఆదర్శవంతమైన మహిళా ఉపాధ్యాయురాలుగా కీర్తి గడించి నేటి యువతకు, మహిళలకు స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినులకు ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సీ.జి. లక్ష్మీ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ బి.జగన్మోహన్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థినీలు పాల్గొన్నారు.




# ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 3(ప్రభాత ఉదయం) ధరూర్ మండలంలోని ప్రభుత్వ, జడ్పీ ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధరూర్ జెడ్పీహెచ్ఎస్‌లో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి మండల విద్యాధికారి, ఉపాద్యాయులు పూల మాలవేసి నివాళులర్పించారు. జాంపల్లీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం రేవతి ఆధ్వర్యంలో సావిత్రకబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు సత్యమ్మను శాలువాలతో ఆమె సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన మహెూన్నత వ్యక్తి సావిత్రీ బాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# శంషాబాద్ మండల టిఆర్ఎస్ అధ్యక్షుడిగా మంచర్ల మోహన్ రావు నియామకం





శంషాబాద్, జనవరి 3( ప్రభాత ఉదయం) శంషాబాద్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడిగా మాచర్ల మోహన్రావును నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి. రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులను శుక్రవారం అందజేశారు. నూతన అధ్యక్షుడిగా నియమితులైన మంచెర్ల మోహన్రావును వారు అభినందించారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి పార్టీని మరింత పటిష్టం చేయాలని సూచించారు. ప్రతి నాయకుడు కార్యకర్త మోహన్ రావుకు సహకరించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ బూర్కుంట సతీష్. మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్.. మండల బీసీ సెల్ అధ్యక్షుడు పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్ దేవులపల్లి సత్యనారాయణ గౌడ్. శంషాబాద్ మండల కో ఆప్షన్ సభ్యులు గౌస్ పాష, జిల్లా నాయకుడు చిన్నగండు రాజేందర్, నాయకులు రమేష్ గౌడ్,జి. అశోక్, కాటి మురళి, గోపాల్, మురళి, జంగయ్య ముదిరాజ్, వీరా చారి, ఎం కృష్ణ, నాగేష్ యాదవ్, బిక్షపతి, కుమార్, శ్రీశైలం, గుంటి చరణ్, విరమలా హనుమంతు ముదిరాజ్, రాజు నాయక్,కె.రాజు, ఆంజనేయులు గౌడ్, భిక్యా నాయక్, రాము నాయక్,నవీన్,గిరి గౌడ్,మనోహర్ రెడ్డి,సంజీవ తదితరులు పాల్గొన్నారు

# రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో సావిత్రీ భాయి పూలే జయంతి వేడుకలు



సావిత్రీ భాయి పూలే చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న పచ్చ నర్సింగ్ రావు తదితరులు




అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రీ భాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్నా ఎం ఈ ఓ శంకర్ రాథోడ్



శ్రీరామ్ నగర్ పాటశాలలో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

బుద్వేల్, జనవరి3(ప్రభాత ఉదయం): పేద, బడుగు, బలహీన వర్గాల మహిళలకు విద్యను అందించడంలో కృషి చేసిన గొప్ప వనిత సావిత్రీ భాయి పూలే అని పలువురు దళిత సంఘాల నాయకులు కొనియాడారు. చదువుల తల్లి సావిత్రీ భాయి పూలే 194వ జయంతి సందర్భంగా శుక్రవారం రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు గల మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సావిత్రీ భాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పచ్చ నర్సిరేవు, ఎడ్లకాడి సూర్యం, గోల్కొండ రాజ్ కుమార్, పంబాల రాజు, డాక్టర్ వి.శ్రీరాములు, కోళ్లమీది యాదయ్య ముదిరాజ్, ఎం. ఎ నయిమ్. భిక్షపతి, మల్లికార్జున్, శ్రీనివాస్ యాదవ్, ఎన్.రాధాక్రిష్ణ, వీర్లపల్లి నవీన్, క్రాంతి కుమార్, మల్లేశ్, బర్ల సుమన్, కె.గౌతమ్, పత్యార నర్సిం హ్మ, సంతోష్ లు పాల్గొన్నారు.

**అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..**

అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సావిత్రీ భాయి పూలే జయంతి ని పురస్కరించుకుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ మాట్లాడుతూ, సావిత్రీ భాయి పూలే జీవితం మహిళా సమాజానికి ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు శ్రీలత, ఉపాధ్యాయినీలు సుజాత, రోజా రాణి, జ్యోతి, రాజేంద్రనగర్ పీఆర్టీయు మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సాగర్, సాయి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరాంనగర్ ప్రభుత్వ పాఠశాలలో....**

కాటేదాన్ శ్రీరాంనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సావిత్రీ భాయి పూలే జయంతి సందర్భం గా జాతీయ మహిళా ఉపాద్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ ఈ సందర్భంగా మహిళా ఉపాద్యాయులు లత. ఆశా జ్యోతిలను సన్మానించారు. కార్యక్రమం లో ఉపాద్యాయులు షేక్ అల్లా వలి తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**ప్రభుత్వం ప్రైవేట్ ఉద్యోగుల పట్ల సానుకూలంగా ఉంది..**
**గత పాలకులు ప్రైవేట్ ఉద్యోగులను గాలికి వదిలేసారు..**
**ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు సముచిత స్థానం..**
**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

రాజేంద్రనగర్,జనవరి03(ప్రభాత ఉదయం) ప్రైవేట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారా నికి చొరవ చూపుతానని రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ అన్నారు.ప్రభుత్వం అన్ని రంగాల ప్రజలకు అండగా ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు.నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా ప్రైవేట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కొండల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సంఘం అధ్యక్షులు కొండల్ ముదిరాజ్ మాట్లాడుతూ...ప్రైవేట్ ఉద్యోగాల్లో పనిచేసే వారు తప్పని పరిస్థితులలో ఉద్యోగాలు చేస్తున్నారని అన్నారు.ప్రైవేట్ సంస్థల్లో ఎదురయ్యే సమస్యలను ఎవరు పట్టించుకోవడం లేదని అన్నారు.ప్రస్తుత ప్రభుత్వం తమపై జాలి చూపి సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు.ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగులపై వేధింపులు తీవ్రంగా ఉంటాయని వివరించారు.అలాంటి వేధింపులను అడ్డుకునేందుకు కావలసిన చర్యలను ప్రభుత్వం తీసుకునేలా చొరవ చూపాలని ఎమ్మెల్యేను కోరమన్నారు.ఈ మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..ప్రైవేటు ఉద్యోగులు ఎలాంటి ఇబ్బందులు పడినా తమకు తెలియజేయాలని అన్నారు.ప్రభుత్వం సైతం ప్రైవేటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా ఉందని అన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనను అందిస్తుందని అన్నారు.గత పాలకులు ప్రైవేట్ ఉద్యోగుల సమస్యలను పట్టించుకోలేదని గుర్తు చేశారు.నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ ఉద్యోగులకు తగిన ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఎమ్మెల్యే ని కలిసిన వారిలో మహేష్ రాజ్, గట్టయ్య,శ్రీనివాస్ గౌడ్,సీతారాం మైపాల్,విజయ్ కుమార్,ప్రశాంత్ గౌడ్,వెంకటేష్,కే,శంకర్,బాస్కర్, పాండు,చైతన్యరెడ్డి,అర్జున్ రెడ్డి,తదిత రులు ఉన్నారు.



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ జడ్పీ ఛైర్మన్ సరిత

## సావిత్రి బాయి పూలే మహిళలకు ఆదర్శం

గద్వాల టౌన్:మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక సావిత్రి భాయి పూలే అని, ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని మాజీ జెడ్పీ చైర్ పర్సన్, గద్వాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరిత అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం మాజీ జడ్పీ నివాసంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత మాట్లాడుతూ... సావిత్రిబాయి త్యాగనిరతిని, వ్యక్తిత్వ వికాసాన్ని ప్రతి మహిళ అలవర్చుకోవాలన్నారు. పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో ముందుకు దూసుకువెళ్తున్నారంటే అది సావిత్రిభాయి ఆనాడు వేసిన సాహసోపేతమైన పోరాటంతోనే సాధ్యమైందన్నారు. బహుజన చైతన్య స్ఫూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే జయంతి (జనవరి 3)ని “మహిళా ఉపాధ్యాయ దినోత్సవం”గా జరపాలని ప్రజాప్రభుత్వం తరపున సగౌరవంగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రజా ప్రభుత్వానికి మహిళా లోకం తరపున సిఎం రేవంత్ రెడ్డికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మమ్మద్ ఇసాక్, నాయకులు అమరావాయి కృష్ణారెడ్డి, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,అల్వాల రాజశేఖర్ రెడ్డి,మాల మహానాడు శ్రీనివాసులు, డిటిడిసి నరసింహులు,పులిపాటి వెంకటేష్,పాతపాలె ఆనంద్ గౌడ్, భాస్కర్ యాదవ్, డి.ఆర్.శ్రీధర్, జమ్మిచేడు సురేష్, ఆనంద్, పూడూర్ ఈశ్వర్, తిమోతి,చేపల చిన్న, సద్దనోముపల్లి గోపాల్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్, దడవాయి నర్సిములు, దౌదర్ పల్లి గోపాల్ వర్మ, జనార్ధన్, బిల్డర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**మహిళా ఉపాధ్యాయులను సన్మానించిన సాయి గ్రామర్ హై స్కూల్ పాఠశాల యాజమాన్యం**



సాయి గ్రామర్ స్కూల్ మహిళా ఉపాధ్యాయులకు సన్మానం చేసిన యాజమాన్యం




సాయి గ్రామర్ హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మిని సన్మానిస్తున్న పాఠశాల ఛైర్మన్ ఎపీ చారి

బుద్వేల్, జనవరి 3(ప్రభాత ఉదయం): మహిళల అభ్యుదయం కోసం అహర్నిశలు శ్రమించి, వారి విద్యాభివృద్ధి కోసం విశేషంగా కృషి చేసిన సావిత్రీబాయి పూలే ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని సాయి గ్రామర్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీలక్ష్మి అభిప్రాయ పడ్డారు. సావిత్రీబాయి పూలే జన్మదిన సందర్భంగా శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ పద్మశాలిపురంలోని సాయి గ్రామర్ హై స్కూల్ ఆవరణలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు శ్రీలక్ష్మి మాట్లాడుతూ... మహాత్మా జ్యోతిబాపూలే సతీమణి, బాలిక విద్య కోసం విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతిని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. లింగ వివక్ష, కుల అసమాన తలపై సావిత్రిబాయి చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. స్త్రీ విద్యకు తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగమయి చదువుల తల్లి, బహుజన చైతన్య స్ఫూర్తి సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా తమ పాఠశాల మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి సత్కరించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి గ్రామర్ హై స్కూల్ చైర్మన్ ఏపీ చారి, డైరెక్టర్ డాక్టర్ ఎ వి ఎస్ ఫణి విజ్ఞాన్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




లక్ష్మీగూడలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న బిజెపి నాయకులు

## సావిత్రిబాయి ఆశాల కోసం పనిచేయాలి

రాజేంద్రనగర్, జనవరి 3(ప్రభాత ఉదయం) సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని లక్ష్మీగూడ లో ఆమె చిత్రపటానికి పుష్పాంజలు ఘటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ సెల్ నాయకులు బొమ్మరాజు నరసింహ, రమణ గుప్త,గోపాల్ నాయక్, రవీందర్ రెడ్డి, చిన్నారెడ్డి ,పవన్ యాదవ్, రాధా కిషన్ సింగ్, స్వామి జానకిరామ్ మిత్రులు పాల్గొన్నారు.

## నీటి సంపులో పడి వాచ్మెన్ మృతి



తీగపురం శ్రీనివాస్

బుద్వేల్ జనవరి3(ప్రభాత ఉదయం) : నిర్మాణంలో ఉన్న ఓ బహుళ అంతస్తు భవనం ఆవరణలో గల నీటి సంపులో పడి వాచ్మెన్ గా పనిచేస్తున్న రాజేంద్రనగర్ అంబేద్కర్ నగర్ కు చెందిన ఓ వ్యక్తి మరణించాడు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. తీగపురం శ్రీనివాస్ (42) రెం డు రోజుల క్రితం మానస హిల్స్ సమీపంలో ఉన్న పూజా బిగ్ హెూమ్స్ లో సెక్యూరిటీ ఏజెన్సీస్ ద్వారా వాచ్మెన్ గా చేరాడు. గురువారం రాత్రి డ్యూటీలో ఉన్న శ్రీనివాస్ శుక్రవారం డ్యూటీ కి వచ్చిన మరో సెక్యూరిటీ గార్డుకు కనిపించలేదు. ఆయన వెదకగా నీటి సంపుపై శ్రీనివాస్ బట్టలు కనిపించాయి. లోపలికి చూడగా శ్రీనివాస్ మృతదేహం నీటి సంపులో కనిపించింది. దీంతో ఆయన కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యులు వచ్చి రాజేంద్రనగర్ పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి వివరాలు సేకరించారు. వాచ్మెన్ గా పనిచేస్తున్న శ్రీనివాస్ సంపులో నీరు ఉందా అని చూడటానికి వెళ్లినప్పుడు ఆయన సెల్ఫోన్ నీళ్లలో పడిపోయిందని, దానిని తీయడానికి వెళ్లి నీట మునిగి చనిపోయినట్లు తెలుస్తుందన్నారు. భార్య టి. అనురాధ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



రామాలయం లో తిరుప్పావై ప్రవచనాలు వింటున్న చిన్నారులు

## చిన్నారులలో దైవ భక్తిని పెంపొందించడానికి కృషి

బుద్వేల్ జనవరి3(ప్రభాత ఉదయం): చిన్నప్పటి నుంచే చిన్నారులలో దైవ భక్తిని పెంపొందిం చడానికి ఉప్పర్ పల్లి చైతన్య విలాస్ శ్రీ రామచంద్ర స్వామీ దేవాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని ఆలయ కమిటీ సభ్యులు మురళీ, మహేశ్ లు తెలిపారు. ప్రతి రోజు సాయం త్రం గంట సమయం నిర్వహిస్తున్న తిరుప్పావై ప్రవచనాలను వినడానికి చిన్నారులను ప్రోత్సహిస్తున్నామన్నారు. వారికి భగవద్గీత పారాయణం చదివించడం, వివిధ రకాల పోటీలు నిర్వహించడం కూడా చేస్తున్నామన్నారు. ఈ నెల 5వ తేదీ న నిర్వహించనున్న పంచామృత అభిషేకం కార్యక్రమాలను కూడా పెద్ద ఎత్తున నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతంచేయాలన్నారు.



ఏ ఏ ఓ గా పదోన్నతి పొందిన రవీందర్ ను సన్మానిస్తున్న అకౌంట్స్ ఆఫీసర్ నాగమణి

## ఏ ఏ ఓ రవీందర్‌కు ఘనంగా సన్మానం

రాజేంద్రనగర్, జనవరి 3(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి లో గల గగన్ పహాడ్ విద్యుత్తు రెవెన్యూ కార్యాలయంలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ గా పని చేస్తూ అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్గా పదోన్నతి పొందిన రవీందర్ ను డివిజన్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ ఆర్ వో అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ గోపి నాగమణి, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు నీటూరి వెంకటకృష్ణ, హరిణి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మల్లేష్, పద్మనాభం, శివ కుమార్ లు పాల్గొన్నారు.



శివరాంపల్లిలోని విద్యుత్ రెవెన్యూ కార్యాలయంలో నూతన సంవత్సర పూజలు

## విద్యుత్ కార్యాలయంలో నూతన సంవత్సరం పురస్కరించుకొని పూజలు నిర్వహించిన విద్యుత్ శాఖ అధికారులు

రాజేంద్రనగర్, జనవరి 3(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి లో గల విద్యుత్తు రెవెన్యూ కార్యాలయంలో నూతన సంవత్సరం 25 పురస్కరించుకొని లక్ష్మీదేవి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ ఆర్ ఓ అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ గోపి నాగమణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ... విగ్నేశ్వరుడు, లక్ష్మీదేవి ల ఆశీస్సులతో సంస్థ అభివృద్ధి దిశలో ముందుకు సాగుతూ సంస్థలో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమంలో కీసర ఈ ఆర్ ఓ అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ రవీందర్, డివిజన్ విద్యుత్ ఉద్యోగుల 1104 సంఘం అధ్యక్షులు శ్రీహరి, జే ఏ ఓ లు నీటూరి వెంకటకృష్ణ, హరిణి, ఉద్యోగులు మల్లేష్, పద్మనాభం, కిరణ్, శివకుమార్ గౌడ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ ఈ శ్రీ రామ్మోహన్, డి ఈ టి ఎం శివశంకర్‌లను సన్మానించిన విద్యుత్ శాఖ ఎస్సీ, ఎస్టీఉద్యోగుల అసోసియేషన్





రాజేంద్రనగర్, జనవరి 3(ప్రభాత ఉదయం) నూతన సంవత్సరం 25 సందర్భంగా రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ ఇ శ్రీరామ్మోహన్, డిఈటి ఎం శివశంకర్ లను ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ రాజేంద్రనగర్ సర్కిల్. రీజినల్ ప్రెసిడెంట్ రీజినల్ సెక్రటరీ ఎం యాదయ్య ఆధ్వర్యంలో ఉద్యోగులు ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రమౌళి , వెంకట్ ,సత్యం, మహేష్, వెంకటేష్, శ్రీనివాస్, వెంకటస్వామి ,మహిళా ఉద్యోగులు కలిసి నూతన శుభాకాంక్షలు తెలియజేశారు .

## ఆడబిడ్డల చదువుకై అక్షర సమరం చేసిన చదువుల తల్లి సావిత్రీబాయి

**అజ్ఞానానికి వ్యతిరేకంగా పోరాడిన చదువుల తల్లి సావిత్రీ బాయి పూలే..**
**రంగారెడ్డి జిల్లా ప్రైవేట్ ఉద్యోగల సంఘం అధ్యక్షులు కొండల్ ముదిరాజ్**



రాజేంద్రనగర్,జనవరి 03(ప్రభాత ఉదయం) స్త్రీ విద్య కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే అని రంగారెడ్డి జిల్లా ప్రైవేట్ ఉద్యోగల సంఘం అధ్యక్షులు కొండల్ ముదిరాజ్ అన్నారు.శుక్రవారం రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సావిత్రి జ్యోతిరావు పూలే 194వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.సావిత్రి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి కొండల్ ముదిరాజ్ ఆమెకు పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా కొండల్ ముదిరాజ్ మాట్లాడుతూ...ఆడబిడ్డల చదువుకై అక్షర సమరం చేసిన చదువుల తల్లి సావిత్రీబాయి అన్నారు.మహిళా విద్య కోసం సావిత్రి బాయి ఎంతో కృషి చేశారు.ఎన్నో నిర్బంధాల మధ్య మహిళలకు విద్య అందించాలని సావిత్రి బాయి తపించి సొంత వనరులతో విద్యాలయాలు స్థాపించారు.ఆధునిక భారత తొలి మహిళా టీచర్‌గా అవతరించారు. ప్రతికూలతలను ఎదిరించి బడుగు బలహీన వర్గాలకు విద్య నందించిన పూలే దంపతులను ఆదర్శంగా తీసుకుని,వారి స్ఫూర్తితో పని చేయాలని తెలిపారు.దేశంలో అట్టడుగు వర్గాలకు విద్యావకాశాలకు నాంది పలికింది పూలే దంపతులే. రిజర్వేషన్ల కోసం,సామాజిక న్యాయం కోసం,మహిళలకు విద్యావకాశాల కోసం విశేషంగా కృషి చేశారు.తొలి మహిళా టీచర్‌గా బాలికల విద్యాభివృద్ధి కోసం సావిత్రి బాయి ఎంతో కృషి చేశారని తెలిపారు.సావిత్రి బాయి పూలే జీవితం అందరికీ ఆదర్శ ప్రాయం.బీసీలకు విద్యనందించడంలో సావిత్రి బాయి పాత్ర ఎనలేనిది. విద్యతోనే ఏదైనా సాధ్యమని సావిత్రి బాయి ఆచరణలో నిరూపించారని కొండల ముదిరాజ్ తెలిపారు.సమాజ హితం కోసం ఆ మహనీయురాలు చేసిన సేవలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. కాగా, మహిళలు,ఆడపిల్లల చదువు కోసం చేసిన విశేష సేవలకు గానూ ప్రతి ఏటా జనవరి 3న వారి సేవలు స్మరించుకుంటూ అధికారికంగా టీచర్స్ డే నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం అభినందనీయమన్నారు.వారి ఆదర్శాలను కొనసాగించడమే సావిత్రీబాయి పూలేకి మనం అందించే నిజమైన గౌరవం అని ఆయన పేర్కొన్నారు.




వరంగల్ మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న కార్మికులు

# వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులందరి పర్మనెంట్ చేసేంతవరకు పోరాడుదాం

## ఏఐటియూసి, డిమాండ్

వరంగల్, జనవరి 3(ప్రభాస్ ఉదయం) తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు శుక్రవారం వేల్పుల సారంగపాణి అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ సంఘం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె యేసురత్నం, రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలోని మున్సిపల్ సంస్థలో అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. పర్మినెంట్ చేసేంతవరకు పనిచేస్తున్న కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు వేతనాలు అమలు చేయాలన్నారు. కార్మికులందరికీ జాతీయ పండుగ సెలవులు ఇవ్వడం లేదని ఆవేదన చెప్పారు. మున్సిపల్ కార్పొరేషన్ లో కార్మికులకు ఇప్పటివరకు కూడా ఐడెంటి కార్డులు ఇవ్వకపోవడం మరి దారుణం అని మండిపడ్డారు అధికారుల వెంటనే కార్మికులందరికీ ఐడీ కార్డులు ఇవ్వాలన్నారు. కార్మికులందరికీ మున్సిపల్ సంస్థ నుండి కాకుండా ప్రభుత్వమే నేరుగా బడ్జెట్ కేటాయించి ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలన్నారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల జీతాలు పెంచాలన్నారు విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదం జరిగి చనిపోయిన కార్మికుల కుటుంబానికి 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు మరణించిన కార్మికులకు అంత్యక్రియల ఖర్చు 30 వేల రూపాయలు అమలు చేయాలన్నారు మున్సిపల్ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు. ఇల్లు నిర్మించుకోవడానికి ఇవ్వాలని కార్మికులకు పనిముట్లు.బట్టలు చెప్పులు.నూనె.కుట్టుకూలు ఇవ్వాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాప్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ హనుమకొండ వరంగల్ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి ప్రధాన కార్యదర్శి ఏల్పుల ధర్మరాజు, టి ఎమ్ ఆర్ పి ఎస్ అధ్యక్షులు ఓట్ల బిక్షపతి మాదిగ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న ప్రైవేటు ఔట్సోర్సింగ్ వర్కర్స్ సుమారుగా 3,000 మంది పైగా పనిచేస్తున్నారని వీరికి సంబంధించిన అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయని వెంటనే పరిష్కరించాలని అనేకసార్లు కమిషనర్ గారికి అధికారులకు వినదులు ఇచ్చినప్పటికీ అధికారులు మాత్రం ఏమాత్రం పట్టకుండా వివరిస్తున్నారని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేదంటే రాబోయే కాలంలో కార్మికులందరినీ ఐక్యం చేసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధమవుతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ధర్నాకార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి బొక్క ఏలియా, మున్నంగి రవి, ఏ. ఎల్ల స్వామి, ఎస్.కె షమీం, బోట్ల యాదమ్మ, రామరాజు, దామోదరం, లక్ష్మి, మంద చిన్న, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, జనవరి 3(ప్రభాత ఉదయం) నియోజకవర్గంలో కరెంట్ కష్టాలు శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ ప్రజలకు విద్యుత్ సమస్యలు పరిష్కరించటానికి ప్రజా అవసరాలు అనుగుణంగా కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణం, అదనపు ట్రాన్స్ ఫార్మర్ లుఏర్పాటు , సింగిల్ ఫేస్ నుండి త్రీ ఫేస్ కు మార్పిడి చేయాలని కోరుతూ గతంలోనే ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అనేకసార్లు అధికారులకు వినతిపత్రాలు అందజేసిన నేపథ్యంలో శుక్రవారం గౌతమ్ నగర్ ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ లో ఎస్.ఈ. బ్రహ్మం ని కలవడం జరిగింది. కొత్త సబ్ స్టేషన్లు ఏర్పాటు కొరకు ప్రభుత్వ స్థలం కోసం చూస్తున్నామని, ఎస్.ఈ చెప్పగా వెంటనే స్పందించి స్వయంగా ఎమ్మెల్యే మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని పలు ప్రభుత్వ స్థలాలను ఎస్. ఈ. ఇతర అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచిన నెరెడ్మెట్ ప్రభుత్వ స్థలంలో త్వరలోనే సబ్ స్టేషన్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పూజ చేయనున్నారు. అదే విధంగా ఇతర సమస్యలైన సింగిల్ ఫేజ్ నుండి త్రీ ఫేస్ కు మార్పిడి, అదనపు ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు, కొత్త కరెంట్ పోల్స్ ఏర్పాటు తదితరల పనులకు కొరకు డివిజన్ల వారీగా పంపిన ప్రతిపాదనలు ఆమోదించినదుకు ఎస్.ఈ.కి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత సంవత్సర కాలంగా విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి ప్రతి సమస్యను తీసుకెళ్లి, ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షిస్తూ దాదాపు విద్యుత్ శాఖ నుండి అన్ని పనులను మంజూరు చేయించుకున్నామని. త్వరలోనే ప్రభుత్వ స్థలాల్లో సబ్ స్టేషన్లు ఏర్పాటు, ట్రాన్స్ఫార్మర్లు అవసరమైన కొత్త కరెంట్ పోల్స్ , పోల్స్ షిఫ్టింగ్ ఏర్పాటు తదితర పనుల కోసం 8 కోట్లు మంజూరయ్యాయని తెలియజేస్తూ, సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ కార్పొరేటర్ సునీత యాదవ్, డి.ఈ.అన్వర్ పాషా, ఏడీఈ. శ్రీనివాస్ రెడ్డి, చంద్ర శేఖర్ బి.ఆర్.ఎస్.నాయకులు బద్దం పరశురామ్ రెడ్డి, రావుల అంజయ్య, రాము యాదవ్, చిన్న యాదవ్ తదితరులు ఉన్నారు.




# గౌతమ్ నగర్ డివిజన్‌లోని సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

మల్కాజిగిరి, జనవరి 3(ప్రభాత ఉదయం) సావిత్రిబాయి ఆశల కోసం పనిచేయాల్సిన అవసరం ఉందని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సావిత్రీబాయి పూలే జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు .అనంతరం జ్యోతి భాయ్ పూలే గురించి మాట్లాడారు... భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసి, కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. స్త్రీ ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలకు పరిష్కారం చదువు ఒకటే ఆయుధమని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి సావిత్రి భాయ్ పులే. అని వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సునీత యాదవ్, రావుల అంజయ్య, బద్దం పరశురామ్ రెడ్డి, రాము యాదవ్ తదితరులు ఉన్నారు.

# శ్రీజమ్ములమ్మ పరుశరామ దేవాలయ నూతన కమిటీ నియామకం

## ఆలయ కమిటీ నూతన చైర్మన్ గా ఎంసి వెంకట్రాములు

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి3(ప్రభాత ఉదయం)నడిగడ్డలో భక్తుల కొంగు బంగారంగా పూజలందుకుంటున్న జమ్మిచేడులోని శ్రీ జములమ్మ పరుశరాముడు ఆలయ నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ గురువారం దేవాదాయ శాఖ ఉత్వరులు జారీ చేసింది. శ్రీజమ్ములమ్మ పరుశరాముల దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ గా ఎంసి వెంకట్రాములు, సభ్యులుగా బి.మధుమతి, రాధారెడ్డి, వెంకటేష్,ఎస్.బాబు,మంగలి వీరేష్, కుర్వ ముసిలన్న ,అక్కల శ్రీనివాసులు, ఎ.రాజు, బైనీనాగరాజు, తూము క్రిష్ణ, ఎం.మల్లేష్, టి.చంద్రశేఖర్ లను నియమించారు.

### గద్వాల ఎమ్మెల్యేను కలిసిన జములమ్మ ఆలయ నూతన పాలకవర్గం

జమ్మిచేడులోని శ్రీ జమ్ములమ్మ, పరశురాముడు స్వామి ఆలయ నూతన కమిటీ చైర్మన్ గా వెంకట్రాములు మరియు సభ్యులుగా నియామకమైన సందర్భంగా శుక్రవారం నూతన పాలకవర్గం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.





ఆలయ కమిటీ చైర్మన్ గా ఎం.సీ వెంకట్రాములు.. నియామకపత్రం అందజేస్తున్న గద్వాల ఎమ్మెల్యే



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న ఉపాధ్యాయులు

# సాహెబ్ నగర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

వనస్థలిపురం, జనవరి 3(ప్రభాత ఉదయం) సాహెబ్ నగర్ జిల్లా పరిషత్ హై స్కూల్లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వము ప్రకటించిన మహిళ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నక్క భాగమ్మ , నక్క వెంకట్ స్వామి యాదవ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాహెబ్ నగర్ లో ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులకు నక్క శ్రీనివాస్ యాదవ్ సన్మానం చేశారు . ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎ వి దినేష్ మాట్లాడుతూ... ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతి ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం హర్షనీయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఏపీసీ చైర్మన్ మమత , ఉపాధ్యాయులు చంద్రశేఖర్, ఫరీద్, జెసి కుమార్ ,నాగశేషులు రహీం, శ్రీనివాస్, చంద్రయ్య, చంద్రమోహన్. మురళి వెంకటేష్ నరసింహులు , మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# క్రీడలకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## మాచర్ల వాలీబాల్ టోర్నమెంట్ లో బహుమతులు అందజేసిన మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత



గద్వాల ప్రతినిధి, జనవరి 3(ప్రభాత ఉదయం)కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడలకు పెద్దపీట వేసిందని మాజీ జెడ్పి చైర పర్సన్ అన్నారు. శుక్రవారం గట్టు మండలం మాచర్ల గ్రామంలో ఓపెన్ టు ఆల్ వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ను ఆమె తిలకించారు. అనంతరం గెలుపు ఓటమి చెందిన టీం లకు మొదటి బహుమతి మాజీ జడ్పీ చైర్సన్ సరిత అందజేయగా రెండవ బహుమతి గట్టు మాజీ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ధనలక్ష్మి కృష్ణమూర్తి, మూడో బహుమతి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు జమ్మిచేడు ఆనంద్, నాలుగో బహుమతి గట్టు మండల నాయకుడు ఆరగిద్ద బాలకృష్ణ నాయుడు,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్ లు అందజేశారు. అంతకుముందు మేనేజ్మెంట్ టీషర్ట్ దాత యూత్ కాంగ్రెస్ అసెంబ్లి వైస్ ప్రెసిడెంట్ మాచర్లలక్ష్మణ్ అధ్వర్యంలో వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ గ్రామీణ,మండల స్థాయి నుండి జిల్లా క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని, ప్రతిభ చూపే వారికి ప్రోత్సాహం ఉంటుందని పిలుపునిచ్చారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని గెలిచినవారు, సంతోషంగా ఉంటారని. ఓటమి చెందిన వారు నిరుత్సాహం చెందకుండా గెలుపు కోసం కృషి చేయాలని వారు పేర్కొన్నారు. మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని. చదువుతోపాటు విద్యార్థులు క్రీడలలో ముందుండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ గౌస్, నాయకులు పాతపాలెం ఆనంద్ గౌడ్,చేపల చిన్న,పటేల్ శ్రీనివాసులు, ఓబులోనిపల్లి పరుశరాముడు,ఫిలిప్, తిమ్మప్ప, మద్దిలేట్టి గ్రామస్థులు, క్రీడాకారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల ఆశాజ్యోతి సావిత్రిబాయి పూలే

కొత్తకోట, జనవరి 3(ప్రభాత ఉదయం) సావిత్రిబాయి పూలే 194 వ జయంతిని పురస్కరించుకొని కొత్తకోట మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ కాలనీ 6వ వార్డు అంగన్వాడి టీచర్ బాలేశ్వరమ్మ ను శాలువతో సన్మానించి వారి సేవలను కొనియాడిన బిఎస్పీ పార్టీ దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ జనంపల్లి వినోద్ కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా, ఉద్యమకారిణి, కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు, విద్యార్థిని విద్యార్థులకు మరియు విద్య వ్యాప్తికై చేసిన హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



అనంతరం ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మాసన్న మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్యఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, పిల్లలు పాల్గొన్నారు.



# నేడు జీమ్స్ విద్యుత్ ఫీడర్ పరిధిలో సరఫరాలో అంతరాయం

శంషాబాద్, జనవరి 3(ప్రభాత ఉదయం) షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని జిమ్స్ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 10 గంటల నుండి ఒంటిగంట వరకు , మద్యాహ్నం శంకరాపురం విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా లో సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. కొనక్ ఫ్యాక్టరీ, ఓంకార్ క్యారియర్స్, గొల్లూరు రోడ్డు, మధ్యాహ్నం గ్రీన్, తొండుపల్లి, ఇందిరమ్మకాలని ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అనంతమైన ఉంటుందన్నారు. ఈ సరఫరా అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# మన అమ్మకు... మన సారే.... మనసారా






రాజేంద్రనగర్ లోని శ్రీ మాత పోచమ్మ ఆలయంలో ఓడి బియ్యం పోసి పూజలు చేస్తున్న భక్తులు

బుద్వేల్, జనవరి3(ప్రభాత ఉదయం) మన అమ్మకు మన సారే మనసారా... అంటు దిల్ సుఖ్ నగర్ కు చెందిన త్రిశక్తి నారీ తరంగిణీ సభ్యులు గ్రేటర్ పరిధిలోని 150 డివిజన్లు, 18 శక్తీ పీఠాలలో అమ్మవార్లకు ఓడి బియ్యం పోసే కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకురాలు యాద మంజుల తెలిపారు. శుక్రవారం రాజేంద్రనగర్ గ్రామ దేవతగా ఉన్న శ్రీ మాతా పోచమ్మ దేవాలయంలో ఓడి బియ్యం పోసి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, త్రిశక్తి నారీ తరంగిణీ ఆధ్వర్యంలో 30 మంది మహిళా భక్తులు గ్రేటర్ లోని 150 డివిజన్లలో డివిజన్ కు ఒక గ్రామ దేవత ఆలయానికి వెళ్లి ఓడి బియ్యం పోసి పూజలు చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 56 డివిజన్లలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. 11శక్తీ పీఠాలలో కూడా ఓడి బియ్యం పోయడం జరిగిందన్నారు. లోక కళ్యాణార్థం తాము ఈ కార్యక్రమాన్ని మూడు సంవత్సరాలుగా చేస్తున్నామన్నారు.




# కావలి శేఖర్ ముదిరాజును అభినందించిన మిత్రులు

శంషాబాద్,జనవరి 3(ప్రభాత ఉదయం) గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి శేఖర్ ముదిరాజ్ ను ఆయన మిత్రులు శుక్రవారం కలిసి అభినందించారు. గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియమితులైన శేఖర్ ముదిరాజును ఆయన మిత్రులు ఎస్ వి జి డెవలపర్స్ చైర్మన్ ఈగ గిరి బాబు ముదిరాజ్. డైరెక్టర్ రాచమల్ల సురేష్ కుమార్ కలిసి అభినందించారు, శేఖర్ ముదిరాజ్‌కు ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించి మంచి పేరు ప్రఖ్యాతలు తెలుసుకోవాలని ఆశిస్తున్నట్లు వారు తెలిపారు. ఆయన రాజకీయంగా మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని భావిస్తున్నట్లు వారు వివరించారు.

# సావిత్రీ భాయి పూలేకు ఘనంగా నివాళులు

బుద్వేల్, జనవరి 3(ప్రభాత ఉదయం): శివరాంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో టి ఎస్ ఎస్ ఓ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం (టీఎస్ఎస్ ఓ) అధ్యక్షుడు లక్ష్మి నివాస్ మాట్లాడుతూ....... మహిళల అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి, గొప్ప సంఘసంస్కర్త, స్ఫూర్తి ప్రదాత సావిత్రీ భాయి పూలే అన్నారు. కులవివక్ష పితృస్వామిక పేదలపై పోరాడిన వీరనారి అని గుర్తు చేశారు. విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమన్న సామాజిక సంస్కర్త, ఆధునిక భారత మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, ఆడబిడ్డలకు అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు వీలుగా వారిలో నైపుణ్యాల వృత్తికి పలు కార్యక్రమాలు చేపట్టిన మహిళ, సమాజంలో గొప్ప మార్పుకు సావిత్రిబాయి పూలే పునాది వేశారన్నారు . రాష్ట్ర ప్రభుత్వం మహిళ విద్యకు ప్రాధాన్యం కల్పించి వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో కళాశాలల సిబ్బంది టీఎస్ ఎస్ వో



శివరాం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రీ భాయి పూలే చిత్ర పటానికి నివాళులు అర్పించిన లక్ష్మి నివాస్ తదితరులు

శంషాబాద్ కమిటీ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608